ప్రమాద బీమా అందజేత

ప్రజాశక్తి - తాళ్లపూడి

స్థానిక యూనియన్ బ్యాంకులో శాలరీ అకౌంట్ తీసుకున్న సగ్గొండ ఆంధ్రా షుగర్స్ ఉద్యోగి గోపవరం గ్రామానికి చెందిన జాలిపర్తి సుధీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రూ.20 లక్షల ప్రమాద బీమాతోపాటు, ప్రమాద బీమా పథకంలో వచ్చిన మరో రూ.30 లక్షలు కలిపి మొత్తం రూ.50 లక్షలను ఆయన కుటుంబ సభ్యులకు బుధవారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్ సగ్గొండ హెచ్ఆర్ జిఎం ముళ్ళపూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్

కూరగాయల ధరలకు రెక్కలు

- శ్రావణ మాసానికి ముందే కలవరింత
- భగ్గుమంటున్న మిర్చి, మునగ ధరలు
- అదే దారిలో చిక్కుడు, అల్లం ఇతర రకాలు
- ఆందోళనలో కొనుగోలుదారులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. శ్రావణ మాసానికి ముందే కొనుగోలుదారులలో కలవరింత మొదలైంది. టమోటా కిలో రూ.40, బీర రూ.60, మిగిలిన కూరగాయలు రూ.50 నుంచి రూ.70 చొప్పున విక్రయాలు జరుగుతున్నాయి. పెరిగిన ధరలకు తప్పనిసరి పరిస్థితులలో కొనుగోలుదారులు తక్కువ మొత్తంలో కూరగాయలను తీసుకెళ్తున్నారు. వాతావరణ పరిస్థితి మారిన నేపథ్యంలో దిగుబడులు ఆశాజనకంగా రాలేదు. తాజాగా ధరల పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. బహిరంగ మార్కెట్లో రూ.200 వెచ్చించినా కేజీ చొప్పున ఐదు రకాల కూరగాయలు కూడా లభించటం లేదు. దీంతో కొనుగోలుదారులు అధిక ధరలు చెల్లించేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం జోక్యం చేసుకుని ధరలు తగ్గించేందుకు ప్రయత్నం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

20 వేల ఎకరాలకు పైగా కూరగాయల సాగు

జిల్లాలో వరి పంటలతో పాటు కూరగాయల సాగుపై అధిక శాతంగా రైతుల ఆధారపడి జీవిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 17,500 ఎకరాల నుంచి 30 వేల ఎకరాల వరకు సీజన్ ఆధారంగా కూరగాయల సాగు జరుగుతుంది. వర్షాలకు, పంట దెబ్బతినడంతో ప్రస్తుతం కూరగాయలకు డిమాండ్ పెరిగింది. డిమాండ్‌కు తగ్గట్లుగా లోకల్ మార్కెట్లో కూరగాయలు లేకపోవటంతో ఇతర జిల్లాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. మరో 10 రోజులలో ఆషాడ మాసం ముగుస్తుంది. శ్రావణ మాసంలో శుభకార్యాల గురించి తెలిసిందే. పెళ్లిళ్ల, ఫంక్షన్లు ఇతరాత్ర కార్యక్రమాలు విరివిగా నిర్వహించడం పరిపాటి. ఈ నేపథ్యంలో శ్రావణ మాసంలో ధరలు నింగినితాకే పరిస్థితులు నెలకొన్నాయి.

పది రోజుల వ్యవధిలో పెరిగిన ధరలు

కూరగాయల ధరలు పదిరోజుల ముందున్నవాటికన్నా రెండింతలు పెరిగాయి. చిక్కుడు కిలో రూ.60కు లభించేంది. రూ.120కు పెరిగింది. మిర్చి ధర కిలో రూ.50 నుంచి రూ.120కి, వంకాయ కిలో రూ.40 నుంచి రూ.70కి, అల్లం కిలో రూ.60 నుంచి రూ.80, బెండకాయ కిలో రూ.20 నుంచి రూ.40, బీరకాయ కిలో రూ.40 నుంచి రూ.60కి, బీన్స్ కిలో రూ.40నుంచి రూ.60, క్యాప్సికం రూ.40 నుంచి రూ.60, క్యాబేజీ పువ్వు రూ.20 నుంచి రూ.30, పూదీన రూ.20 నుంచి రూ.30, కొత్తిమీర రూ.20 నుంచి రూ.40, ములక్కాడలు ఒక్కటి రూ.5 నుంచి రూ.10, క్యారెట్ రూ.30 నుంచి రూ.50లకు పెరిగింది. బంగాళదుంపలు కిలో రూ. 20 నుంచి రూ. 40 చేరాయి. ఈ విధంగా పెరిగిన ధరలు కొనుగోలుదారులకు చమటలు పట్టిస్తున్నాయి.

ధరల పెంపును నియంత్రించాలి

కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. తాజాగా పెరిగిన ధరల ఫలితంగా నలుగురు కుటుంబ సభ్యులు ఉన్న ఇంటిలో నెలకు రూ.1500 వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. నెల రోజుల క్రితం వరకు కూరగాయల కోసం వారానికి కేవలం రూ 400 నుంచి రూ 500 వరకు ఖర్చు చేస్తుండే వాళ్ళము. ప్రస్తుతం మాంసం ధరలతోపాటు కూరగాయలు పోటీ పడుతున్నాయి. అధికార యంత్రాంగం చొరవ చూపించాలి. ధరలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

సిఐటియు ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

స్మార్ట్ మీటర్లతో మరింత ఆర్థిక భారం

ప్రజాశక్తి - నిడదవోలు

స్మార్ట్ మీటర్లు విద్యుత్ వినియోగదారులపై భారాలను మోపుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జువ్వల రాంబాబు అన్నారు. బుధవారం ప్రజా వేదిక ఆధ్వర్యంలో నిడదవోలు పట్టణ ప్రయివేట్ ఎలక్ట్రీషియన్ ప్లంబర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐ లవ్ నిడదవోలు పార్క్ వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఉల్లంఘించాయన్నారు. ప్రతిపక్షంలో టిడిపి ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాడిందని, స్మార్ట్ మీటర్లు బిగించొద్దు అంటూ కోర్టుకు సైతం వెళ్లిందన్నారు. ఆఖరికి నారా లోకేష్ యువగళం యాత్రలో స్మార్ట్ మీటర్లను బద్దలు కొట్టండి అని పిలుపునిచ్చారని ఆయన గుర్తు చేశారు. అదే నేతలు అధికారంలోకి వచ్చి రాగానే అదాని కంపెనీకి లాభాలు చేకూర్చడమే ప్రధాన లక్ష్యంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని విమర్శించారు. మీటర్లు బిగించటం వల్ల బిల్లులు భారీగా పెరుగుతాయని అన్నారు. తక్షణమే స్మార్ట్ మీటర్లు ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాదె కృష్ణ, గెడ్డం కుమార్, బి.చంద్రమురళీ, ఎ.శ్రీనివాసరావు, టి.సుధాకర్, కె.చంద్రశేఖర్, బాబ్జీ ఖదీర్ గౌస్, టి.నానీ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర విజన్ -2047పై కార్యాచరణ

ప్రజాశక్తి - రాజానగరం

స్వర్ణాంధ్ర విజన్ -2047 కార్యాచరణ ప్రణాళికపై సమావేశం జరిగింది. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బూరుగుపూడి గాడాల రహదారిలో 100 పడకల ఆసుపత్రి, బ్లడ్ బ్యాంక్, డిజిటల్ లైబ్రరీ, ప్రతి ఇంటికి గోదావరి జలాలు, రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. రూ.108 కోట్ల అంచనాతో లింక్ రోడ్ల అభివృద్ధి, ములకలంకను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ ఆర్‌డిఒ భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఒలు ఎం.భారతి, జెఎ.రఘూన్సీ, బత్తిన అశోక్‌కుమార్, మూడు మండలాల తహశీల్దార్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బలరామకృష్ణ

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని తంటికొండ గ్రామంలో మండల పరిషత్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎంపిపి సుంకర శ్రీవల్లి బుధవారం పరిశీలించారు. గ్రామంలోని ఎస్‌సి పేటలో రూ.10 లక్షలతో నిర్మిసుక్తన్న డ్రెయినేజీని, అలాగే గ్రామంలో రూ.8 లక్షలతో నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సుంకర వీరబాబు, స్థానిక నాయకుడు బదిరెడ్డి అప్పన్న దొర, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులను పరిశీలిస్తున్న ఎంపిపి శ్రీవల్లి

రోగులకు అన్నదానం

ప్రజాశక్తి - నిడదవోలు

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు ప్రెసిడెంట్ మీసాల శివరామహరిప్రసాద్ ఆధ్వర్యంలో రోగులకు వారి సహాయకులకు అన్నదానం కార్యక్రమం జరిగింది. సత్యసాయి నిత్య అన్నదాన పథకం ద్వారా కారింకి పల్లారావు వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు కార్యదర్శి దారపురెడ్డి శ్రీరామప్రతాప్, కోశాధికారి గుంటుపల్లి సత్యసాయి, సీనియర్ రొటేరియన్స్ కారింకి సాయిబాబు, గోపిరెడ్డి శ్రీనివాస్, గిద్ద వేణు, కేదారిశెట్టి రవికుమార్, ఈరిశెట్టి రాజగోపాలస్వామి, చిక్కాల రాజా, మారిశెట్టి అమ్మిరాజు, మన్యం రాంబాబు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు అందిస్తున్న నిర్వాహకులు

యోగా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో 2025-26 విద్యా సంవత్సరానికి రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారిచే పీజీ డిప్లొమా ఇన్ యోగా, యోగా సర్టిఫికెట్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని విసి ఆచార్య ప్రసన్నశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నన్నయ విశ్వవిద్యా లయం రాజమహేంద్రవరం ప్రాంగణంతో పాటు రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరంలో 50 సీట్లు చొప్పున కోర్సును అందిస్తున్నామన్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన స్త్రీ, పురుషులు పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 17వ తేదీ నుంచి ఆగస్టు 18వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఆగస్టు 21న కౌన్సిలింగ్ జరుగుతుందని వివరించారు. విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులకు రూ.6 వేలు, బయట వారికి రూ.10 వేలు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మూడు నెలల యోగా సర్టిఫికెట్ కోర్స్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం క్యాంపెస్‌లో అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 25వ తేదీన కౌన్సిలింగ్ జరుగుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులకు రూ.1500, బయటి వారికి రూ.3000 ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నా రు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్‌ను లేదా 7382308440 సంప్రదించాలన్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియను యూనివ ర్సిటీలోని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య పి ఉమామహేశ్వరి దేవి నిర్వహిస్తారని తెలిపారు.

మధ్యవర్తిత్వంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - కొవ్వూరు, రాజమహేంద్రవరం

మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై అవగాహనా ర్యాలీ జరిగింది. బుధవారం స్థానిక కోర్ట్ ప్రాంగణం నుంచి విజయ్‌విహార్ సెంటర్ వరకూ జరిగిన ఈ ర్యాలీని 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.అనురాధ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అనురాధ మాట్లాడుతూ న్యాయవాదులు, కక్షిదారులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులతో మధ్యవర్తిత్వం నిర్వహిస్తున్నారని అన్నారు. శాంతియుత జీవనానికి మధ్యవర్తిత్వం సులువైన మార్గమని అన్నారు. దీర్ఘ కాలిక సమస్యలపై పోరాడుతున్న కక్షిదారుల మధ్య మనస్పర్థలు లేకుండా సత్వర న్యాయ కోసం మధ్యవర్తిత్వం ద్వారా సమ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జివిఎం.సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వద్రే నాగమురళి, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు. అలాగే రాజమహేంద్రవరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ఈ ర్యాలీలో మధ్యవర్తిత్వంపై శిక్షణ తీసుకున్న న్యాయవాదులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

కొవ్వూరులో ర్యాలీని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి అనురాధ

మంత్రి లోకేష్‌ని కలిసిన అవార్డు గ్రహీతలు

ప్రజాశక్తి - కడియం

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సంఘం నేతృత్వంలో ప్రతినిధులు బుధవారం ఉండవల్లిలో విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు అమలవుతున్న ప్రోత్సాహకాలకు సంబంధించిన అంశాలను వివరించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులకు మన రాష్ట్రంలో ఎలాంటి ప్రోత్సాహకాలు అమలు కావటం లేదని మంత్రికి తెలిపారు. వీటిపై స్పందించిన మంత్రి లోకేష్ విద్యాశాఖ ఉన్నతాధికారులతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని సానుకూలంగా స్పందించినట్లు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాసరావు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర సంఘం ప్రతినిధులు ఎర్రా ఎస్ఎస్‌విఎస్.చక్రవర్తి, కొణతాల పణిభూషణ్‌శ్రీధర్, గోరంట్ల శ్రీనివాస్, కైతేపల్లి దాస్ పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న చిలుకూరి

18న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

33/11కెవి వేలివెన్ను సబ్ స్టేషన్ పరిధిలో ట్రీ కటింగ్ నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణఅప్పారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కాల్దరి, చిలకపాడు గ్రామానికి విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వ్యవసాయ వినియోగదారులకు ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకు, మిగిలిన సమయం 12 గంటల తరువాత సరఫరా చేస్తామని తెలిపారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కొవ్వూరు

స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైప్, షార్ట్ హ్యాండ్ సబ్జెక్టులు బోధించుటకు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి టైప్, షార్ట్ హ్యాండ్ అండ్ హయ్యర్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈనెల 21వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు కళాశాలలో సంప్రదించాలన్నారు.

సమ్మెలోకి మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

ప్రజాశక్తి - కొవ్వూరు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికు లందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కొవ్వూరు పురపాలక సంఘంలో కార్మికులు సమ్మె దిగారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జెఎసి నాయకులు రాజన్న అప్పారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి స్థానాల్లో వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సర్వీస్ 62 ఏళ్లకు పెంచాలని, ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షల నుంచి రూ. 7 లక్షలకు పెంపుదల చేయాలన్నారు. దహన సంస్కారాలు, మట్టి ఖర్చుకు రూ.15 వేలు నుంచి రూ.20వేలకు పెంపుదల చేస్తూ జిఒ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.24,500 ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి విజయ విహార్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు భూపతి రవీంద్ర, పూజారి వాసు, కళ్యాణ్ రాజేష్, కారంకి ప్రసాద్, అల్లం విజయకుమారి, ఎస్.శివశంకర్, జ్యోతి, అల్లం వెంకటలక్ష్మి, మీసాల వరలక్ష్మి, సంగంరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు

పంటలకు బీమా తప్పనిసరి

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

రైతులు పండించే పంటలకు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని కొవ్వూరు సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని కోరుమామిడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులందరూ కౌలు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రైతులు పండించే పంటలకు తప్పనిసరిగా ఈక్రాప్ చేయించుకోవాలని కోరారు. వరి పండించే రైతులు ఖరీఫ్ సీజన్‌కు ఎకరానికి రూ.570 చొప్పున బీమా ప్రీమియంను చెల్లించినట్లయితే, ప్రకృతి వైపరీత్యాలతో ఏదైనా నష్టం జరిగితే ఎకరాకు రూ.45 వేలు బీమా పొందవచ్చునని తెలిపారు. ఆగస్టు 15వ తేదీలోపు బీమా ప్రీమియంను చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బయోచార్ అనే జీవన సేంద్రియ ఎరువును తయారు చేసే పద్ధతిని రైతులకు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.సత్యనారాయణ గ్రామ వ్యవసాయ సహాయకులు సూర్యప్రకాష్, భానుశేఖర్, రైతులు పాల్గొన్నారు.

పాఠశాల, అంగన్‌వాడీ పిల్లలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్రీయ బాల స్వాస్త కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఉన్న మెడికల్ ఆఫీసర్లు, ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పిలకు డిఇఐసి పెడియాట్రిషన్ డాక్టర్ ఇంద్రజ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి వివరాలను హెల్త్ కార్డులో నమోదు చేసి, వారి అనారోగ్య సమస్యలకు అవసరమైన చికిత్సలను అందిస్తారని అన్నారు. పుట్టికతో వచ్చే శారీరిక మానసిక లోపాలను గుర్తించి వారికి సరైన వైద్య సేవలను అందించే నిమిత్తం జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం (డైస్) రాజమహేంద్రవరానికి రిఫర్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'



రెండేళ్లకే నూరేళ్లు...

మృత్యువుతో పోరాడి ఓడిన చిన్నారి

ప్రజాశక్తి - కడియం

అరుదైన అనారోగ్యంతో బాధపడుతున్న బోసి నవ్వుల చిట్టి తల్లి మృత్యువుతో పోరాడి చివరికి ఓడిపోయింది. తల్లిదండ్రులను శోకసంద్రంలో ముంచేసి కానరాని లోకాలకు వెళ్లిపోయింది. మండలం లోని మాధవరాయుడుపాలెం పంచాయతీ పరిధి చైతన్య నగర్‌కు చెందిన డొక్కా ఈశ్వర్, శ్రావణిల రెండేళ్ల కుమార్తె మోహన అరుదైన స్పైనల్ మస్కుయలర్ ఆట్రోఫీ (ఎస్ఎంఎ) టైప్-1 సమస్యతో కొంతకాలంగా బాధపడుతోంది. చిన్నారికి రెండేళ్లలోపు రూ.16 కోట్ల విలువైన ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంది. లేకపోతే ప్రాణాలకు ప్రమాదం అని, అప్పటివరకు రూ.6 లక్షల విలువైన సిరప్‌ను పాపకు అందించాలని వైద్యులు తెలిపారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, దాతల సహకారం కోసం కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇటీవల రాజమహేంద్రవరం వచ్చిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ దృష్టికి కూడా పాప విషయాన్ని తీసుకెళ్లారు. అలాగే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరిల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంజక్షన్‌కు అవసరమైన నిధులు రాబట్టేందుకు ప్రయత్నాలు చేపట్టారు. సోమవారం కూడా ఇందుకు కావాల్సిన వివరాలు కలెక్టర్ పి.ప్రశాంతి కి చిన్నారి తల్లిదండ్రులు అందించారు. ఇటువంటి పరిస్థితుల్లో పాప మృతి చెందిన వార్త అందరినీ కలిచివేసింది. ఆమె మృతి పట్ల పలువురు తీవ్ర సంతాపం తెలిపారు.

గర్భిణులకు శ్రీమాంతం కార్యక్రమంలో ఎంఎల్ఎ గోరంట్ల

అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ

ప్రజాశక్తి - కడియం

కూటమి ప్రభుత్వంలో అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ పట్టనుందని ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. బుధవారం మండలంలోని కడియపులంక పంచాయతీ వెంకాయమ్మపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం 8 మంది గర్భిణులకు సీమంతం, ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత భవనాలు కలిగిన అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్ఇడి టివి, వాటర్ ప్యూరిపయర్, నాలుగు రకాల ఆట పరికరాలతోపాటు, అంగన్‌వాడీ కేంద్రం పిల్లలకు పిపి-1, పిపి-2 పుస్తకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, మార్గాని సత్యనారాయణ, బొరుసు సుబ్రహ్మణ్యం, సిడిపిఒ టి.కనకవల్లి, సూపర్‌వైజర్లు సత్యశ్రీ, శిరీషా, ఎన్.నాగజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బైండోవర్ కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని పేరవరం పరిధిలోని ఏటిగట్టు సమీపంలో నిర్మిస్తున్న పిరమిడ్ కేంద్రం నిర్మాణ పనులు చేయిస్తున్న కమిటీ సభ్యులు రెండు వర్గాలుగా విడిపోయారు. ఈ రెండు వర్గాలు తరచూ గొడవలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మా ఆధీనంలోని పనులు జరగాలంటూ ఒకరితోఒకరు గొడవలు పడి ఇరు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకుంటున్నారు. దీనిపై ఇరు వర్గాల ఫిర్యాదుల మేరకు బుధవారం ఇరువర్గాలపై బైండోవర్ కేసులు నమోదు చేసి ఆర్‌డిఒ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

బైకు ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మల్లేపల్లిలో బుధవారం రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఒక వృద్ధుడు మరణించాడు. ముందు వెళ్తున్న బైకును వెనుక వస్తున్న బైకు ఢీకొనడంతో ముందుకు బైకుపై కుర్చున్న బొర్రంపాలెం గ్రామానికి చెందిన సేలం రామకష్ణ (53) రోడ్డుపై పడిపోయారు. తలకి తీవ్రగాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌క్మ్ శివనాగు తెలిపారు.

వ్యభిచారం కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి -తాళ్లరేవు

మండలం నీలపల్లి జగనన్న కాలనీలో వ్యభిచారం జరుగుతోందన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఇద్దరు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు పట్టుబడినట్టు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక జాతీయ రహదారి గ్లోబల్ గోదావరి విశ్వవిద్యాలయం ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జిజియు విశ్వవిద్యాలయం బస్సు గైట్ ఇంజనీరింగ్ కళాశాలకు వెళుతుండగా రావులపాలెం మండలం ఈతకోట నుంచి సంఖవరం ఎరువుల లోడుతో వెలుతున్న ట్రాక్టర్‌కు ఒక్కసారిగా బ్రేక్ వేశాడు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ పెనుమత్స హరీష్ (32) క్రింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ వెనుక చక్రం అతనిపైకి ఎక్కింది. తీవ్రగాయాలు కావడంతో ఆటోపై చికిత్స కోసం తీసుకుని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృతి చెందాడని ఎస్ఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

యువతి ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి - కడియం

కడియం గ్రామానికి చెందిన అక్కా చెల్లెళ్లు పంద్రిల్ల వీరనాగవల్లి, పంద్రిల్ల పద్మప్రియ మంగళవారం అదృశ్యం అయిన విషయం తెలిసిందే. అక్క ఆచూకీ కనుగొన్న పోలీసులు బుధవారం వైజాగ్ నుంచి కడియం తీసుకొచ్చారు. చెల్లి మహబూబ్ నగర్‌లో ఉన్నట్లు గుర్తించినా ఆమె ఆచూకీ లభ్యం కావాల్సి ఉంది. ఇద్దరి అదృశ్యం వెనుక ఇన్‌స్టాగ్రామ్ వ్యవహారం ఉన్నట్టు తెలుస్తోంది.

మహిళల పాలనతో సమగ్రాభివృద్ధి

ప్రజాశక్తి - సామర్లకోట

మహిళలు పాలకులైతే గ్రామాలు సమగ్ర అభివృద్ధిని సాధిస్తాయని విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ కెఎన్‌వి.ప్రసాద్ అన్నారు. పాలనాంశాలపై ఉమ్మడి జిల్లాలోని మహిళా ఎంపిపిలు, జెడ్‌పిటిసిలకు 'మార్పు ద్వారా విజేతలు' పేరిట మూడు రోజుల శిక్షణ బుధవారం ముగిసింది. ఈ శిక్షణతో పాలన నైపుణ్యాలు మెరుగు పర్చుకున్నామని తెలిపారు. శిక్షణలో పాల్గొన్న వారికి శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ప్రసాదరావు ప్రత్యేక సర్టిఫికెట్లను అందజేశారు. ముగింపు సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ రమణ, డిడివో శ్రీనివాసరావు, ఎంపీడీఓ లు సుశీల, శర్మ పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతిని ఎంచుకోవాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

పంట కాలం ఆలస్యమైనప్పుడు దుక్కిచేసిన పొలంలో నేరుగా వరిని పద్ధతిని ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండలంలోని రాజపూడి, జె.కొత్తూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ పాల్గొని మాట్లాడుతూ నాట్లు వేసే పద్ధతి కాకుండా వెదజల్లితే 25 రోజులు పంట కాలం కలిసివస్తుందన్నారు. తక్కువ కాల పరిమితి రకాలు, సన్న రకాలు ఎంచుకొని సాగుచేస్తే వ్యవసాయము లాభసాటిగా పంట నష్టాన్ని నివారించవచ్చున్నారు. రైతులకు కంది, మినుము విత్తనాలు మినీ కిట్లు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.

వాటర్ ఫిల్టర్ అందజేత

ప్రజాశక్తి - జగ్గంపేట

కాట్రావులపల్లిలో నిర్వహిస్తున్న అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం చలివేంద్రానికి నెక్కంటి సీ ఫుడ్ సంస్థ కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను బహూకరించారు. కూలింగ్ వాటర్ ఫిల్టర్‌ను బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి ఏలూరి గణేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు దాహార్తిని తీర్చేందుకు ఉపయోగకరంగా ఉంటుందని నెక్కంటి సంస్థ అడ్మిన్ మేనేజర్ ఉండవల్లి గోపిచంద్ దృష్టికి తీసుకెళ్లగా రూ.50 వేల విలువైన కూలింగ్ వాటర్ ఫిల్టర్ మిషన్ అందించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య, నీటి సంఘం అధ్యక్షుడు కంటే రామారావు, యడ్లపల్లి రమేష్, చంద్రమౌళి పాపయ్య శాస్త్రి, నెక్కంటి రమేష్, వెన్నా వీరబాబు, దమరసింగు మధు, కోరుకొండ సూర్య సత్తిబాబు, మద్దూరి శ్రీను, సిరిపురపు వీరబాబు, కొండేటి మల్లేశ్వరరావు, పప్పు గణేష్, గారపాటి యేసురాజు, తమ్మన దత్తు, శివకోటి వెంకటరావు, తోట రాంబాబు, చంద్రమౌళి సత్య ప్రసాద్, పోలినాటి ఎర్రాజాశాస్త్రి, పెంటపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బుద్ధ విహార్ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

అనాలయోతో ఆంజనేయ రెడ్డి

ఉండ్రాజవరంలో నిర్మితమవుతున్న బుద్ధ విహార్‌కు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత డిఐజి చెన్నూరి ఆంజనేయరెడ్డి రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు. బుధవారం స్థానిక బౌద్ధ ధమ్మపీఠం, పీఠాధిపతి భంతే అనాలయో ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మైత్రేయ బుద్ధ విహార్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విహార్‌ను దర్శించడానికి దేశం నలుమూలల నుండే కాక విదేశాల నుంచి యాత్రికులు సందర్శిస్తారనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం ఉభయ గోదావరి జిల్లాలకే కాదు యావత్ ఆంధ్రప్రదేశ్‌కే తలమానికమౌతుందన్నారు. అటువంటి ఈ విహార నిర్మాణానికి సాధ్యమైనంతవరకు అందరూ ఆర్థికంగా సహకరించాలని కోరారు. తన వంతుగా రూ.5 లక్షల విరాళాన్ని అందజేస్తున్నట్లు ప్రకటించారు. యువతను సన్మార్గంలో నడపడానికి, ఒత్తిడిని జయించడానికి బుద్ధిని బోధనలు, బౌద్ధ ధ్యాన ప్రక్రియలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి కళారావు, నెక్ ఛైర్మన్ మల్లిన శ్రీనివాస్, కె.లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - చాగల్లు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి అధ్యక్షతన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.నాగమహేశ్వరావు పాల్గొన్నారు. గత వారం రోజులుగా ఏడు తనిఖీ బృందాలు పర్యటించి ఇచ్చిన నివేదికపై చర్చించారు. అనంతరం పీడీ నాగమహేశ్వరరావు మాట్లాడుతూ 2024-2025 సంవత్సరంలో మండలంలో జరిగిన ఉపాధి హామీ చట్టంలో రూ.7.50 కోట్ల విలువ చేసే పనులు జరిగాయని తెలిపారు. అయితే వీటిలో రూ.53.60 లక్షల విలువ చేసే పనులు నిర్వహణలో లోపాలు గుర్తించగా ప్రత్యేక గ్రంథాన్ని నియమించి తనిఖీలు చేపట్టామన్నారు. ఆడిట్‌లో చేసిన పనులకు, విడుదలైన నిధులకు మధ్య తేడా ఉన్న రూ.1,17,558లను సిబ్బంది నుంచి రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా అధికారులతోపాటు, ఎంపిపి ఎం.వీరస్వామి, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, ఎపిఒ డి.రమణయ్య, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అన్ని పనులూ వేగవంతంగా పూర్తి చేయాలని ఉపాధి హామీ పథకం ఎపిడి భాను ప్రకాష్ ఆదేశించారు. బుధవారం స్థానిక గ్రామీణ ఉపాధి కార్యాలయంలో ఎపిఒ సుధీర్ అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో గ్రామాల వారీగా ఆయన పనులను సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యాన మొక్కలు నాటే పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. రైతుల పొలాల్లో ఇంకుడు గుంటలు తవ్వకాలు పూర్తి చేయాలన్నారు. ఈ పనులను ఉపాధి హామీ పథకం మండల అధికారులు పర్యవేక్షించాలన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - కడియం

మండలంలోని కడియ పులంక, వెంకయ్యమ్మపేట గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానికంగా నెలకున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, నాయకులు మార్గాని సత్య నారాయణ, బోడపాటి గోపి, అన్నందేవుల చంటి, వెలుగుబంటి నాని, తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్పు

నేను, షేక్ కరిమున్నీసా బేగం, W/o మొహమ్మద్ షంషుద్దీన్ గతంలో మొహమ్మద్ కరిమున్నీసా అని పిలిచేవారు, R/o. D.No.70-2-148, FCI కాలనీ, రామనయ్యపేట, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533003, ఇప్పుడు నా పేరును మొహమ్మద్ కరిమున్నీసా నుండి షేక్ కరిమున్నీసా బేగం గా మార్చుకున్నాను. కాబట్టి నేను అన్ని ప్రయోజనాలను కోసం షేక్ కరిమున్నీసా బేగం అని పిలువబడతాను.

అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - దేవరపల్లి

ప్రమాణం చేస్తున్న నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నికైంది. బుధవారం మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులుగా కేశిరాజు సీతారామయ్య, అధ్యక్షులుగా పప్పు వెంకటరామారావు, అసోసియేట్ అధ్యక్షులుగా షేక్ సయ్యద్ అలీ సాహెబ్, వెలిచెర్ల సూర్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా గద్దే కృష్ణారావు, కోశాధికారిగా చిందాడ సుగుణలత, ఉపాధ్యక్షులుగా బండి సూర్యప్రకాష్‌రావు, ఎలమాటి సత్యనారాయణ, ఈడుపుగంటి నాగేశ్వరరావు, ఉప్పలపాటి కళావతి, కార్యదర్శులుగా వీరవల్లి శేషమణి, వై.పద్మజ, సిరిశెట్టి ఈశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా హుస్సే శంకరుడుచ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్గా ఆచంట సుభాష్‌చంద్రబోస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పల్లా సత్యనారాయణమూర్తి, ప్రధాన కార్యదర్శి బండి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ 12వ పిఆర్‌సిని వెంటనే నియమించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దువ్వూరి కామేశ్వరశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ అలీ సాహెబ్ పాల్గొన్నారు.

THE COURT OF THE HON'BLE VII ADDL DISTRICT & SESSIONS JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, PEDDAPURAM

E.A.No.350/2024, E.P.No.17/2023 in M.V.O.P.No. 88/2013

Between :

1) **Medi Narsamma,** W/o. (late) Gopal, aged 41 yrs, Occ. Coolie, R/o. Bogaram Village, Ramannapet Mandal, Nalgonda District.

2) **Medi Balamma,** W/o. (late) Maraiah, Aged 69 Yrs, Occ. Nil, R/o. Bogaram Village, Ramannapet Mandal, Nalgonda District. ..Petitioners/D.HRS.

and

1) **Rayudu Suresh,** S/o. Narayana Rao, Age 31 years, Occupation: Car Driver, R/o. Patolla Village, Thallarevu Mandal, E.G.Dt.,

2) **Angiri Laxmi Siva Kumari,** W/o. Bala Krishna, Aged Major, R/o. A. Mallavaram, LL.Palem Post, Routhalapudi Mandal, E.G.Dt., ...Respondents/J.DRS

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్/J.Dr అయిన మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా అందుకొనుటలేదు. కావున మీ హాజరు నిమిత్తం **ది. 30-07-2025వ** సంవత్సరం తేదీకి మీకు ఈ నోటీసు పేపరు ప్రకటన ద్వారా కోర్టువారు ఆర్డరు చేసియున్నారు. కావున సదరు తేదీన **ఉదయం గం. 10-30 ని॥లకు** కోర్టువారి ముందు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలియపరచవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K. LAKSHMI NARAYANA,
Advocate
Kakinada, Cell: 95505 46466

PUBLICATION

In the Court of the Hon'ble Civil Judge (Senior Division) Amalapuram

O.S. No. 65 of 2018

Between:

Nalla Srinivasa Rao ***...Plaintiff***

Vs

1. Baluvu Santha Kumari, W/o. Haribabu, Near Degree College, Amalapuram.
2. Appana Kusuma, W/o. late Satya Trinadha Rao, D.No. 11-5-245, Pathel Nagar, D.No. 1-242/5, Rayudupalem, Ramanayyapeta, Kakinada Rural. ***...Defendants 5 & 7***

The above named plaintiff has instituted the above suit for recovery of the suit amount against you, and the same stands posted to **06-08-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By the orders of the Hon'ble Court)

D.V.V.S.MURTHY
Amalapuram — Advocate, Amalapuram
Dt. 13-07-2025 — Cell: 9848344577

ఘనంగా 'నమస్తే'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజెడ్ శానిటేషన్ ఎకోసిస్టం నమస్తే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి సత్కరించారు. పారిశుధ్య కిట్‌లను అందజేశారు. వడ్లూరులో పాల్గొన్న ఎంపిడిఒ వివివిఎస్.రామారావు ఇంటింటికీ తిరిగి తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా ప్రదేశాలలో ప్రతిరోజూ చెత్తను సేకరించే గ్రీన్ అంబాసిడర్‌లకు పండ్లు ఇచ్చి అభినందించారు. వడ్లూరు వర్మీ తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఆంజనేయ శర్మ, శానిటేషన్ కోఆర్డినేటర్ ప్రకాష్, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేస్తున్న అధికారులు

వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా తోలేటి

ప్రజాశక్తి - గోకవరం

రాంప్రసాద్‌ను అభినందిస్తున్న నరసింహం

వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా తోలేటి రాంప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న తనను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించడం సంతోషకంగా ఉందన్నారు. తనకు ఈ పదవిని ఇచ్చిన పార్టీ అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డికి, సిఫార్స్ చేసిన తోట నరసింహం, తోట రాంజీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రామ్‌ప్రసాద్‌ను మాజీ మంత్రి తోట నరసింహం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సుంకర వీరబాబు, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, నాయకులు నరాలశెట్టి నరసయ్య, అంబటి అబ్రహం, పాటి వివేక్, నండూరి బుజ్జి, ఇనకోటి దివానం, అరుణ్ పాల్గొన్నారు.

షాపులో తనిఖీలు చేస్తున్న డిఎల్‌పిఒ నాగలత

ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - కడియం

ఎవరైనా వ్యాపారస్తులు నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తప్పవని డిఎల్‌పిఒ ఎం.నాగలత హెచ్చరించారు. బుధవారం మండలంలోని వేమగిరి గ్రామపంచాయతీలో పలు షాపులను ఆమె తనిఖీ చేశారు. షాపుల వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత షాపు యజమానులకు నోటీసులు జారీ చేశారు. నిషేధించబడ్డ ప్లాస్టిక్‌ను వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. డివిజన్ పరిధిలో అందరూ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే ఇందుకు సంబంధించి తగిన ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్లాస్టిక్ వాడకంపై కార్యదర్శులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ నీలం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి రూప్‌చంద్ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, నడిపల్లి గ్రామ కాపరస్తురాలు యీడుపుగంటి మనోహరం, భర్త: (లేటు) ప్రకాశరావు అను నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు నిడదవోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ నడిపల్లి గ్రామానికి చెందిన భూమి **దస్తావేజు నెంబర్ - 1142/1988, 2996/1980** గల డాక్యుమెంట్లు తీసుకొని జులై 13వ తేదీన జిరాక్స్ తీయించుకొను నిమిత్తం పెరవలి బ్యాంక్ నుండి తీసుకుని వస్తుండగా దారి మార్గమధ్యలో పడిపోయినవి దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్:
యీడుపుగంటి మనోహరం
భర్త: (లేటు) ప్రకాశరావు, నడిపల్లి గ్రామం
పెరవలి మండలం
తూర్పుగోదావరి జిల్లా
ఫోన్ నెం - 9491718174

టిబి నివారణకు కృషి

ప్రజాశక్తి - గోకవరం

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

టిబి వ్యాధి రహిత సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ తిరన్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కృష్ణునిపాలెం గ్రామంలో ఇంటెన్సీఫైడ్ టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి అంతానికి అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. సామాజిక బాధ్యతగా ఆర్థిక స్తోమత కలిగిన వారు నిక్షయ్ మిత్రగా చేరి టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించి చేయూత నివ్వాలన్నారు. గ్రామాల్లో డయాబెటిక్ పొగాకు ఉత్పత్తుల వాడే వారికి, ఇతరత్రా వ్యాధులు ఉన్నవారికి, 60 ఏళ్ల పైబడిన వారికి, గతంలో టిబి మందులు వాడిన వారికి, వారి కుటుంబ సభ్యులకు, కళ్లె పరీక్షలు, ఎక్సరేలు తీసి వ్యాధి నిర్ధారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. దగ్గు, ఇతర టిబి లక్షణాలతో బాధపడుతున్న వారు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 95 మందిని పరీక్షించి వారిలో 25 మంది నుంచి కళ్ళే పరీక్షకు శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హామీల అమలుకు చర్యలు

ప్రజాశక్తి - కొవ్వూరు

ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్‌తో పాటు కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని నందమూరి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అందిస్తున్న సేవలు గురించి ఆరా తీశారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన రెండు టివిలను అంగన్‌వాడీ కేంద్రాలకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రీసభ్య కమిటీ సభ్యుడు కంటమణి రామకృష్ణ, మాజీ సర్పంచ్ కె.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

సర్టిఫికెట్ పడిపోయినది

ది. 10-07-2025న కదలి శివ గణేష్, తండ్రి: వెంకటేశ్వరరావు, ముమ్మిడివరం మండలం, ఠానేలంక పంచాయతికి చెందిన నేను 2016లో 10వ తరగతి పూర్తి చేసియున్నను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను జిరాక్స్ నిమిత్తము మోటారు సైకిల్‌పై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్ఎస్‌సి మార్క్ లిస్ట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పడిపోయినది. వెంటనే మార్కుల లిస్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు: కదలి శివ గణేష్,
తండ్రి: వెంకటేశ్వరరావు, డోర్ నెంబర్: 4-2, రామాలయం వద్ద, ఠానేలంక, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్ నెం.70937 32177

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

C.I.P. No. 10/2025

Between:

పిటీషనర్లు:
1. కోళ్ళ రామమోహనరావు
2. అడబాల శ్రీనివాసరావు

రెస్పాండెంట్లు:
1. ఆకుల రాజలింగేశ్వరరావు, S/o. ధర్మారావు, హిందువు, వయస్సు 47 సం॥లు, డో.నెం. 2-95, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.
2. ఆకుల వెంకటలక్ష్మి, W/o. రాజలింగేశ్వరరావు, హిందువు, గృహిణి, వయస్సు 55 సం॥లు, డో.నెం. 1-94, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.

యిందలి పిటీషనర్లు అయిన 1. కోళ్ళ రామమోహనరావు, 2. అడబాల శ్రీనివాసరావు వారి బాకీదారు అయిన 1వ రెస్పాండెంట్ ఆకుల రాజలింగేశ్వరరావు, 2వ రెస్పాండెంట్ అయిన ఆకుల వెంకటలక్ష్మితో లాలూచీగా బాకీదారు తాలూకు ఉప్పలగుప్తం మండలం గోపవరం పంచాయతీ చెందిన రి.స. నెం. 35 రు, జిరాయితీ మెరక య. 1-28 సెంట్లులో తూర్పు వైపు య. 0.78 సెంట్లు భూమిని 2వ రెస్పాండెంట్ పేర క్రియ దస్తావేజు సృష్టించినందున సదరు దస్తావేజు అమలు జరుగనేరదు. అట్టి చర్య వల్ల 1, 2 రెస్పాండెంట్లు దివాలాకోరులుగా నిర్ధారణ చేయుచూ సదరు దస్తావేజు తాలూకు ఆస్తిని అఫీషియల్ రిసీవరు గార్కి అప్పగించి నిజమైన బాకీదారులు అందరికీ అందుబాటులో వుంచమని కోరుచూ పై కోర్టులో పిటీషనరు దాఖలు చేయబడినందున ఇందుకు యింకను బాకీదార్లు వున్నను, యిందుకు ఆక్షేపణలు ఉన్నను **ది. 04-8-2025 సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు హాజరయి తెలుపుకొనవలసినదిగా యావన్మందికి యీ ప్రకటన మూలముగా కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము తెలియజేయడమయినది.

డి.వి.వి.ఎస్.మూర్తి
పిటీషనర్లు తరపు అడ్వకేటు
అమలాపురం — అమలాపురం
ది.12-7-2025 — సెల్: 9848344577

హెల్మెట్ ధరించకపోతే జరిమానా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అవగాహన కల్పిస్తున్న సిఐ మహ్మమద్ నబి

ద్విచక్రవాహనాలపై వెళ్లే వారు హెల్మెట్ ధరించకపోతే జరిమానాలు తప్పవని ట్రాఫిక్ సిఐ మహమ్మద్ నబి హెచ్చరించారు. బుధవారం పట్టణంలో పలు కూడళ్లలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనం నడిపే సమయంలో ఖచ్చితంగా హెల్మెట్‌ను ధరించాలన్నారు. పట్టణ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ప్రాంతాల్లో హెల్మెట్ అవసరం లేదనే అపోహలో ఉన్నారని, అందులో వాస్తవం లేదన్నారు. మోటార్ సైకిల్ నడిపే ప్రతివ్యక్తీ కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, లేకపోతే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు హెల్మెట్ ధరించడంపై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతిరోజు హెల్మెట్ ధరించని వాహనాదారులకు కొత్త మోటర్ వెహికల్ చట్టంపై అవగాహన కల్పిస్తూ మరియు హెల్మెట్ ధరించని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాజమహేంద్రవరం నగరంలో ప్రవేశించే అన్ని రోడ్లలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ ధరించడంపై అవగాహన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

బాలికలకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి- పెద్దాపురం

స్థానిక పద్మనాభ కాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బుధవారం సిఐ విజయ శంకర్ ఆధ్వర్యంలో బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలికల సంరక్షణ, రోడ్డు భద్రత, బాలికల చట్టాలు, తదితర అంశాలపై అర్థమయ్యే రీతిలో వివరించి అవగాహన కల్పించారు.

PUBLICATION

In the Court of the Hon'ble Civil Judge (Junior Division) Amalapuram

O.S. No. 61 of 2020

Between:

Bank of Baroda, Amalapuram Branch, Rep. by its Chief Manager cum GPA ***...Plaintiff***

Vs

Kollati Bharath Kumar, S/o. Swamy, D.No. 8-182, Near Vinayaka Temple, Vetlapalem, Katrenikona Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist., ***...2nd Defendant***

The above named plaintiff has instituted the above suit for recovery of the suit amount against you, and the same stands posted to **11-08-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By the orders of the Hon'ble Court)

D.V.V.S.MURTHY
Amalapuram — Advocate, Amalapuram
Dt. 13-07-2025 — Cell: 9848344577

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

C.I.P. No. 7/2025

Between:

పిటీషనర్లు:
1. పాలగుమ్మి అప్పారావు
2. ఆకుల శ్రీనివాసరావు
3. అరిగిల శ్రీనివాసరావు

రెస్పాండెంట్లు:
1. ఆకుల రాజలింగేశ్వరరావు, S/o. ధర్మారావు, హిందువు, వయస్సు 47 సం॥లు, డో.నెం. 2-95, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.
2. ఆకుల వెంకటలక్ష్మి, W/o. రాజలింగేశ్వరరావు, హిందువు, గృహిణి, వయస్సు 55 సం॥లు, డో.నెం. 1-94, మెయిన్‌రోడ్డు, గోపవరం, ఉప్పలగుప్తం మండలం.

యిందలి పిటీషనర్లు అయిన 1. పాలగుమ్మి అప్పారావు, 2. ఆకుల శ్రీనివాసరావు, 3. అరిగిల శ్రీనివాసరావు వారి బాకీదారు అయిన 1వ రెస్పాండెంట్ ఆకుల రాజలింగేశ్వరరావు, 2వ రెస్పాండెంట్ అయిన ఆకుల వెంకటలక్ష్మితో లాలూచీగా బాకీదారు తాలూకు ఉప్పలగుప్తం మండలం గోపవరం పంచాయతీ చెందిన రి.స. నెం. 35 రు, జిరాయితీ మెరక య. 1-28 సెంట్లులో తూర్పు వైపు య. 0.78 సెంట్లు భూమిని 2వ రెస్పాండెంట్ పేర క్రియ దస్తావేజు సృష్టించినందున సదరు దస్తావేజు అమలు జరుగనేరదు. అట్టి చర్య వల్ల 1, 2 రెస్పాండెంట్లు దివాలాకోరులుగా నిర్ధారణ చేయుచూ సదరు దస్తావేజు తాలూకు ఆస్తిని అఫీషియల్ రిసీవరు గార్కి అప్పగించి నిజమైన బాకీదారులు అందరికీ అందుబాటులో వుంచమని కోరుచూ పై కోర్టులో పిటీషనరు దాఖలు చేయబడినందున ఇందుకు యింకను బాకీదార్లు వున్నను, యిందుకు ఆక్షేపణలు ఉన్నను **ది. 20-8-2025 సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టుకు హాజరయి తెలుపుకొనవలసినదిగా యావన్మందికి యీ ప్రకటన మూలముగా కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము తెలియజేయడమయినది.

డి.వి.వి.ఎస్.మూర్తి
పిటీషనర్లు తరపు అడ్వకేటు
అమలాపురం — అమలాపురం
ది.12-7-2025 — సెల్: 9848344577

ఎయిడ్స్ నియంత్రణపై సమీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రసాద్

జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నెలవారీ సమీక్షా సమావేశం జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టిబి కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపి ఎయిడ్స్ నియంత్రణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.ఆకినీడు ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ప్రతీ గర్భిణీకి మొదటి మూడు నెలలలోనే హెచ్ఐవి, సిఫిలిస్ పరీక్షలు నిర్వహించి వంద శాతం లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పుట్టబోయే పిల్లలకు ఒక్కరికి కూడా వ్యాధి సోకకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, అంతేకాకుండా ప్రతీ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరికీ హెపిటైటిస్ బి, సి పరీక్షలు, వ్యాక్సిన్ అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ ఎన్.వసుంధర, రాష్ట్ర సమన్వయ కర్త డాక్టర్ పి.రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పి.బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

పులిమేరు సొసైటీ అధ్యక్షునిగా బాబు

ప్రజాశక్తి - పెద్దాపురం

పులిమేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రీమెన్ కమిటీ ఛైర్మన్‌గా ప్రస్తుత డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా గోపు వల్లయ్య, బందా వెంకటరావు నియమితులయ్యారు.

పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి -కరప

కరప హైస్కూల్లో బుధవారం జల శక్తి మినిస్ట్రీస్ సభ్యులు తనిఖీలు చేసినట్టు పాఠశాల హెచ్ఎం ఎన్. రాజేశ్వరి తెలిపారు. జల శక్తి మినిస్ట్రీస్ సభ్యులు బాత్రూంలు క్లీనింగ్, హ్యాండ్ వాష్ సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఇఒపిఆర్‌డి సలాది శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి యు.నిర్మలాదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the Principal District Judge, East Godavari at Rajamahendravaram

NOTICE INVITING TENDERS

Tenders are invited to award AMC for Cleaning of Washrooms using modern techniques across various Courts within the erstwhile East Godavari District requiring Manpower of 34 persons.

Hence, interested agencies having adequate experience in the relevant field are requested to submit sealed tenders to the undersigned. For further details visit the official web portal at https://eastgodavari.dcourts.gov.in/

Last Date for Submission of Tenders is 25-07-2025

Sd/- **SUNITHA GANDHAM**
PRINCIPAL DISTRICT JUDGE

Tenders should reach to
The Principal District Judge, East Godavari at Rajamahendravaram